క్లుప్తంగా

సర్టిఫికెట్ల జారీలో అలసత్వం వహించొద్దు



సాక్షి ఎఫెక్ట్..

గార్ల: 'సర్టిఫికెట్ల జారీలో జాప్యం' అనే శీర్షికన శుక్ర వారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మ చారి స్పందించారు. శుక్ర వారం గార్ల తహసీల్దార్ కార్యాలయంను ఆయన సందర్శించి, కార్యాల యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కులం, ఆదాయం సర్టిఫికెట్ల జారీలో సిబ్బంది అలసత్వం వహించకుండా, లబ్ధిదారుల దర ఖాస్తు చేసుకున్న 2రోజుల్లో సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట తహ సీల్దార్ కృష్ణవేణి, డీటీ సంజీవ, సీనియర్ అసిస్టెంట్ శ్రీరామ్, ఆర్ఐ స్వప్న ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

డోర్నకల్: డోర్నకల్ తహసీల్దారు కార్యాలయా న్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మ చారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం లో పాలనాపరమైన అంశాల గురించి సిబ్బం దితో చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణవేణి, ఆర్ఐ వీరన్న పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లాను డ్రగ్స్, గం జాయి, బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలని కోరుతూ లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ఓ) జిల్లా బృందం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగు లోత్ శివవర్మనాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, క్రికెట్ బెట్టింగ్‌లతో యువత అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, మాలోత్ రమేశ్, జవహర్‌లాల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉషు క్రీడల్లో సిల్వర్ మెడల్

మహబూబాబాద్ అర్బన్: చండీగఢ్ రాష్ట్రంలో ఈనెల 23 నుంచి 28 వరకు జరిగిన 8వ ఫెడ రేషన్ కప్ నేషనల్ ఉషు క్రీడల్లో జిల్లా కేంద్రా నికి చెందిన అక్కాచెల్లెళ్లు అయేషా, తస్నీం సిల్వర్ మెడల్ సాధించారు.

మార్కెట్ బయట కొనుగోళ్లు చేపట్టొద్దు

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ బయట ఏ వ్యాపారి అయినా నేరుగా కొను గోళ్లు జరపకూడదని రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధం గా కొనుగోళ్లు జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై మురళీధర్ రాజు, స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమర లింగేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యుడిని నియమించాలి

మరిపెడ రూరల్: ఏడాది కాలంగా ఖాళీగా ఉన్న మండలంలోని చిల్లంచర్ల పశువైద్యశాల లో వెటర్నరీ డాక్టర్‌ను తక్షణమే నియమించాల లని సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈమేరకు మండలంలోని చిల్లంచర్ల పశువైద్య శాలను సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లా డుతూ.. ఇక్కడి గొర్రెల మేకల పెంపకం దారులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రంజాన్ సామగ్రి పంపిణీ



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో మహ్మద్ ఖజాబాబు ఆధ్వర్యం లో రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు శుక్రవారం రంజాన్ సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఖలీల్, వాజిద్, యూసుఫ్, సాదిక్, రఫీ, షఫీ, ఇన్నా, ఇమామ్, ఖలీం పాల్గొన్నారు.

పోటీలు రద్దు చేయాలి

తొర్రూరు/పెద్దవంగర: హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ సుందరి పోటీలు రద్దు చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పగిడిపాల తిరు పతమ్మ తెలిపారు. ప్రపంచ సుందరి పోటీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

పాతుకుపోయారు..

- బదిలీలు లేక జవాబుదారీతనం కరువు..
- మరిపెడ ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది తీరు
- 12ఏళ్లుగా ఒకే చోట నుంచి కదలని వైనం..
- ఇటీవల ఓపెన్ ఫోరంలో వెలుగు చూసిన భారీ అవినీతి
- ఏపీఓను బదిలీ చేయాలని డీఆర్డీఓకు వినతి

మరిపెడ రూరల్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం సిబ్బంది పాతు కుపోయారు. 10–12 ఏళ్లుగా ఒకే చోట నుంచి కదల కుండా విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీలు ఉన్నప్పటికీ ఇక్కడి ఉపాధి హామీ సిబ్బంది స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు, ఉన్నతాధి కారుల అండదండలతో కార్యాలయంలో కదలకుం డా తిష్ట వేయడంతో జవాబుదారీతనం కరువైంది. ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ, ఈసీ, టీఏలు (టెక్నికల్ అసిస్టెంట్లు), కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేస్తుంటారు. కానీ ఇక్కడ ఎవరికి వారే యమునా తీరం అన్నట్లుగా వ్యవహరిస్తు న్నారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న ఏపీఓ సొంత మండలం ఇదే కావడం విశేషం. కిందిస్థాయి, పైస్థాయి సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం తో గ్రామీణ ప్రాంతాల్లోని జాబ్ కార్డు కలిగిన కూలీలకు పని కల్పించడకపోవడంతోపాటు కూలీ డబ్బులు సమయానికి అందించడంతో తీవ్ర జాప్యం జరుగుతుంది.

తిష్ట వేసిన సిబ్బంది

ఏళ్ల తరబడి అధికారులు, సిబ్బంది అక్కడి తిష్ట వేయడంతో పనుల్లో జాప్యంతో పాటు లక్షల్లో అవినీతి జరుగుతున్నట్లు పలు విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. ఇటీవల మరిపెడ ఉపాధి హామీ నిధుల ఖర్చుపై ఎన్నికల కోడ్ ఉండడంతో ఓపెన్ హౌజ్ ఫోరం నిర్వహించారు. డీఆర్డీఓ మధుసూదన రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14విడత సామాజిక తనిఖీ చర్చా వేదికలో 44గ్రామ పంచాయతీల్లో రూ.5,37,383లక్షల నిధులు దారి తప్పినట్లు వెలుగులోకి వచ్చింది. మండలంలోని నీలికుర్తి గ్రామంలో ఏకంగా రూ.1,21,241లక్షలు దుర్వినియోగం కాగా, అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించారు. ఉపాధి హామీ పథకం అధికారుల పర్యవేక్షణ కొరవడి పూర్తిగా అవినీతిమయం అయి నట్లు గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో 12ఏళ్ల తరబడి తిష్ట వేసిన ఏపీఓ మం



బోసిపోయి ఉన్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ భవనం



ఏపీఓను బదిలీ చేయాలని డీఆర్డీఓకు వినతి

గమ్మ, సీఏలు, పలువురి సిబ్బందిని తక్షణమే బదిలీ చేయాలని సీపీఎం మరిపెడ మండల ప్రధాన కార్య దర్శి మారగాని బాలకృష్ణ మహబూబాబాద్ డీఆర్డీఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇప్పటికైన ఉన్న తాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది బదిలీలు చేపట్టాలని పలుగ్రామాల ఉపాధి హామీ కూలీల తోపాటు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ విద్యపై సీఎం కపట ప్రేమ

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్

మహబూబాబాద్ అర్బన్: విద్యారంగంపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు కోటలు దాటుతున్నాయని, విద్యపై కపట ప్రేమ చూపిస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. జిల్లా కేం ద్రంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభి వృద్ధికి నిధులు కేటాయించకుండా పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య విద్యా నాణ్యత ఎలా పెరుగుతుం దని ఆయన ప్రశ్నించారు. విద్యారంగంపై సీఎం మాట్లాడిన మాటల్లో చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేసి ఉపాధ్యాయుల, ఉద్యోగుల, ప్రజాప్రతినిధుల పిల్లలందరిని ఒకే బడి లో చదివిస్తే ప్రభుత్వ బడులు వాటంతట అవే బాగుపడుతాయన్నారు. నిత్యావసర సరుకుల ధర



మాట్లాడుతున్న బలాష్టి రమేశ్

లకు అనుగుణంగా ప్రభుత్వ లెక్కల ప్రకారమే మం జూరు చేయాల్సిన డీఏ, పీఆర్సీలను మంజూరు చేయకుండా నెల జీతాలు ఇవ్వడమే మహా ఘనత అని ప్రచారం చేసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, విద్యాసాగర్, లింగారెడ్డి, గోవర్ధన్, కార్తీక్, మోహన్, మురళీ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి

పెద్దవంగర: సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్ర వారం మండలం కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఎంపీటీసీ క్లస్టర్, గ్రామ కోఆర్డినేటర్లతో పరిచయ కార్యక్రమం చేపట్టారు. పార్టీ అభి వృద్ధి కోసం పని చేసిన నాయకులందరికీ సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. కార్య క్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్, గోపాల్ నాయక్, విజయ్‌పాల్ రెడ్డి, మురళీగౌడ్, పూర్ణచందర్, దేవేంద్ర, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ పాల్గొన్నారు.

'జమిలి'తో తరచూ ఎన్నికల కోడ్ ఉండదు



మాట్లాడుతున్న అజయ్

మహబూబాబాద్ అర్బన్: జమిలి ఎన్నికలతో తరచూ ఎన్నికల కోడ్ ఉండదని 'ఒకే దేశం ఒకే ఎన్నిక' జిల్లా ఇన్‌చార్జ్ చీకటి మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్ర వారం ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టిపై సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ తరచూ రావడంతో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశవ్యాప్తంగా ఒక్కసారిగా 100రోజులు మాత్రమే ఎన్నికల కోడ్ వస్తుందని, దీంతో ప్రజలం దరికీ, యువతకు, విద్యార్థులకు అన్నిపనులు సులువుగా జరుగుతాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వెన్నమల్ల అజయ్, నాయ కులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాచ్చువల్ శ్యామ్‌సుం దర్ శర్మ,మండల అధ్యక్షుడు జేహిందర్‌నాయక్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, నాయకు లు సరికొండ సంపత్, దార ఇందుభారతి, పల్లే సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

నర్సింహులపేట: ఉపాధ్యాయులకు అందుబాటు లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన లోక్యాతం డా హెచ్‌ఎం శ్రీనివాసస్వామి పదవీ విరమణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈమే రకు ఎమ్మెల్సీగా ఎన్నికై నర్సింహులపేటకు తొలిసా రిగా వచ్చిన శ్రీపాల్‌రెడ్డికి టీఎస్ పీఆర్‌టీయూ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉంద న్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

యేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్, జిల్లా అధ్యక్షుడు బద్రి నారాయ ణ, సతీష్‌రెడ్డి, ఎంఈఓ రామ్మోహన్‌రావు, కొండ సంజీవ, ఒరుగంటి వెంకటయ్య, అనుయాండ్ల వెం కట్‌రెడ్డి, జానకీసుమణ, ఎల్లారెడ్డి, నర్సింహారెడ్డి, వీరేందర్, క్రాంతికుమార్, నాగేష్ పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని అమలు చేయాలి

గూడూరు: మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ మండ లాల్లో 1/70 చట్టాన్ని అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తాటి సుధాకర్ డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఆదివాసీ చట్టాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో జిల్లాలో రియల్ ఎస్టేట్ దందా విచ్చలవిడిగా సాగుతుంద న్నారు. అధికారులు ఎల్‌టీఆర్ కేసుల గూర్చి పట్టిం చుకోవడం లేదని, ఈ విషయమై కలెక్టర్‌కు విన్నవిం చినా ఫలితం లేకపోవడం అధికారుల పనితీరు అర్థ మవుతుందన్నారు. అందుకోసం ఆదివాసీలు ఏకమై



మాట్లాడుతున్న సుధాకర్

చట్టాల అమలు కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దారం సాంబరాజు, పూనెం జనార్దన్, పెండకట్ల లక్ష్మినర్సు, గుమ్మడి రమేశ్ పాల్గొన్నారు.

బిల్లును ఉపసంహరించుకోవాలి



మరిపెడ రూరల్: నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం పెద్దలు

మరిపెడ రూరల్: వక్ఫ్ బోర్డును వ్యతిరేకిస్తూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం సీతారాంపురంలోని హౌసింగ్ బోర్డు మస్జిద్–ఏ రహమానియాలో ఆధ్వ ర్యంలో ముస్లింలు శాంతియుతంగా శుక్రవారం నిర సన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మస్జిద్ కమిటీ పెద్దలు సదర్ సయ్యద్ సర్వర్, యాకుబ్ పాషా, సయ్యద్ లతీఫ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఒక్కో బిల్లు ప్రవేశపెడుతుందని విమర్శించారు. ముస్లిం, మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును తక్షణమే ఉప సంహంచుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్య క్రమంలో అప్సర్, అహ్మద్, బాసిత్ ఖాన్, జాకీర్ హుస్సేన్, అవేజ్, అజ్జు, అమీర్ బాబా, నజీమ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా మసీదుల్లో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం శాంతియుతంగా నిరసన తెలిపారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయుడం కోసం బడ్జెట్ లో నిధులు పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలలో పూర్వ తరగతులను ప్రారంభించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆఫీస్ బేరర్స్ సమావే శానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లా డారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి చొప్పున 5గురు ఉపాధ్యాయులు, ఒక హెచ్‌ఎం ఉండేలా తెలుగు, ఇంగ్లిష్ మీడియంలను సమాంతరంగా నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు



మాట్లాడుతున్న రవి

పరిష్కరించడంలో ప్రభుత్వ విఫలం అయింద న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, యాకూబ్, ఉపా ధ్యక్షుడు వెంకటేశ్వర్లు, స్వప్న, కోశాధికారి నాగమ ల్లయ్య, జిల్లా కార్యదర్శులు భద్రునాయక్, వివేక్, మంజుల, జనార్దన్ చారి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



మహబూబాబాద్ రూరల్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్/కురవి/మరిపెడ రూరల్: లంబాడ గోరు బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయటం హర్ష ణీయమని ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ అన్నారు. లంబాడ గోరు బోలి విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని హర్షిస్తూ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు రామన్నపేట కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రప టానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్ర మంలో బానోత్ ప్రసాద్, పట్టణ ఎస్టీ సెల్ చైర్మన్ శంకర్, మట్టయ్య, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్

మరిపెడ రూరల్: మత సామరస్యానికి ప్రతీక రం జాన్ పండుగ అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని జామా మసీదు లో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఇఫ్తార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ముందుగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జామా మసీదు మౌలానా బది ఉజ్జమ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, మైనార్టీ నాయకులు అజీజ్, అఫ్జల్, అప్సర్, బ్రదర్స్ ఖలీల్ పాషా, ఖాదర్ పాషా, సర్వర్ పాషా, మాజీ ఎంపీటీసీ అంబరీష, మాజీ సర్పంచ్ రాంలాల్, మెంచు అశోక్, కాలం రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

దంతాలపల్లి: మత సామరస్యానికి ప్రతీక రంజాన్



మరిపెడ రూరల్: ఇఫ్తార్ విందులో పాల్గొన్న అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు

పండుగా అని తహసీల్దారు రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని మజీద్‌లో ఇఫ్తార్ విందులో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్‌రామ్, ఆర్ఐ నాజీముద్దీన్, ఎంపీఓ అప్సర్‌పాషా పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని మసీదులో శుక్ర వారం రాత్రి రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్ ఇఫ్తార్ విందు ఇచ్చారు.

సంక్షిప్త సమాచారం

అధికారిపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్: జిల్లా భూసర్వే అధికారి నర్సిం హమూర్తి అవినీతికి పాల్పడుతున్నారని అతనిపై చర్య తీసుకోవాలని మానుకోట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ మట్టూరి నాగేశ్వర్ రావు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిప త్రాన్ని అందజేశారు. 10సంవత్సరాలుగా మాను కోట జిల్లాలో పని చేస్తు భూదందా చేస్తున్న వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు.

వేతనాలు అందించాలి

నెల్లికుదురు: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్, స్కావెంజర్స్, వర్కర్లకు నెలనె లా వేతనాలను అందించి ఆదుకోవాలని తెలం గాణ పాఠశాలల స్కావెంజర్ల సంఘం జిల్లా కన్వీనర్ ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి స్కావెంజర్‌కు రూ.15వేల వేతనం అందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేసులను ఎత్తివేయాలి

నెహ్రూసెంటర్: పంజాబ్ రైతులపై కేంద్ర ప్రభు త్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయా లని సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేం ద్రంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నందగిరి వెంకటే శ్వర్లు, చిన్న చంద్రన్న, సనప పొమ్మన్న, మేక వీరన్న, గుజ్జు దేవేందర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఏప్రిల్ 11న జిల్లా కేం ద్రంలో ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి సంస్మరణ సభను విజయవంతం చేయా లని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల గౌతం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు రాకే ష్, వెంకన్న, రమేశ్, బంటి, తదితరులు పాల్గొన్నారు.

సభ వాయిదా

బయ్యారం: ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే పీఏసీఎస్ మహాజనసభ కోరం లేక వాయిదాపడిం ది. బయ్యారం పీఏసీఎస్ పరిధిలో 9 వేల మంది సభ్యులు ఉండగా శుక్రవారం సొసైటీ ఆవరణం లో ఏర్పాటు చేసిన సభకు 100 మంది లోపే సభ్యులు హాజరయ్యారు.

పదవీ విరమణ తప్పదు

గూడూరు: ప్రభుత్వ ఉద్యోగం చేపట్టిన ప్రతీ ఒక్క రికి విరమణ తప్పదని ఎంఈఓ రవికుమార్ అన్నారు. మండలంలోని ఎంపీ యూపీఎస్‌లో సోషల్ స్కూల్ అసిస్టెంట్ కప్పల కుమారస్వామి శుక్రవారం పదవీ విరమణ సందర్భంగా ఎంఈఓ శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: తెలంగాణ మలిదశ తెలంగాణ ఉద్య మకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్క రించాలని మండల ఉద్యమకారుల ఫోరం అధ్య క్షుడు చాగంటి కిషన్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందిం చారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్, దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, మోడెం రవీందర్‌గౌడ్, దార్ల రామ్మూర్తి, శివారపు శ్రీధర్ పాల్గొన్నారు.

మంత్రి పదవి ఇవ్వాలి

కురవి: డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచం ద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండలల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ శుక్ర వారం అన్నారు. రాష్ట్రంలో 40లక్షల మంది లం బాడాలు ఉన్నారని, విద్యావేత్త అయిన రాంచం ద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా వారిని గుర్తించినట్లు అవుతుందని తెలిపారు.

సొంత భవనాలు లేవు

దంతాలపల్లి: గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ఊసెక్కడ అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అలువాల వీరయ్య అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో ఆయన మాట్లాడారు. నూతన మండలాలు ఏర్పాటు చేసిన ప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవన్నారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ మృతి

గార్ల: గార్ల మండల సీనియర్ జర్నలిస్ట్, కవి, రచ యిత, రైటర్ ఎండి యాకూబ్(62) శుక్రవారం అకాల మరణం పొందారు. కొన్నేళ్లుగా ప్రధాన పత్రికల్లో ఆయన పని చేశారు. పలువురు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు వీడ్కోలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మం డలంలోని ముడుపుగల్ ఎంపీపీఎస్ పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికి, డిక్షనరీలు బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇంద్రకంటి ఇద్దయ్య, ఏఏపీసీ చైర్ పర్సన్ శైలజ, హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

దంతాలపల్లి: మండలంలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచే సుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన గుముడవెల్లి లింగయ్య(70) మూడు రోజులనుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో 108వాహనంలో మండల కేంద్రంలోని ప్రజావైద్య శాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం పెద్దాస్పత్రికి తరిలిస్తుండగా మృతిచెందాడు.

అగ్నికి ఆహుతైన హరితహారం మొక్కలు

దంతాలపల్లి: మండలం నుంచి బొడ్లాడ, బ్రాహ్మ ణ కొత్తపల్లి, నెల్లికుదురు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపుల హరితహారంలో భాగంగా నాటారు. శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి.

నీటి పైపులు దగ్ధం

గూడూరు: మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంకు చెందిన సంగెపు రవి అనే రైతు మొక్కజొన్న పంట ఎంగె సొప్ప ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. రైతు రవి తెలిపిన వివరాల ప్రకారం.. మొక్కజొన్న పక్కనే ఉన్న వరి పంట పారకానికి ఇటీవల రూ.10వేలు పెట్టి పైపులైన్ వేయించానని తెలిపారు. మొక్కజొన్న ఎండిన సొప్పకు గుర్తు తెలియని వ్యక్తి నిప్పు అంటించడంతో ప్లాస్టిక్ పైపు లు కాలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తనకు జరిగిన నష్టంపై ఆదుకోవాలని కోరాడు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని రజాల్‌పేట గ్రామానికి చెందిన అరెగెల కల్యాణ్ కుమార్, అతడి తల్లి సుజాత శుక్రవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలోగల వారి బంధువుల ఇంటికి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనపై వస్తుండగా బేతోలు సమీపంలో జాతీయ రహదారి పక్కన గల సూచిక బోర్డుకు ఢీకొట్టింది. ఈఘటనలో కల్యాణ్‌కుమార్‌కు తీవ్రగాయాలు కాగా తల్లి సుజాతకు స్వల్ప గాయాలయ్యాయి. 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కల్యాణ్‌కుమార్ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



తొర్రూరు రూరల్: తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వ మైన కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలను ఆదర్శవంతంగా అభి వృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మం డలంలోని గోపాలగిరి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామంలో రూ.5లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, వీరన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్: 9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
వి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646